# అపోస్తలుడైన సౌలు తిమోతికి సున్నతి చెయ్యించాడని, ఆయన సున్నతికి వ్యతిరేకి కాదని ఆయన మాటలనే వక్రీకరించి మోసం చేస్తున్న సున్నతి సంబంధులు:

2.పేతురు 3:15 ఆలాగు మన ప్రియ సహోదరుడైన సౌలు కూడ తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసి యున్నాడు. 16. వీటిని గూర్చి తన పత్రికలన్నిటిలోను బోధించుచున్నాడు; అయితే వాటిలో కొన్నిసంగతులు గ్రహించుటకు కష్టమైనవి. వీటిని **విద్యావిహీనులును, అస్థిరులైనవారును**, తక్కిన లేఖనములను అపార్థముచేసినట్లు, **తమ స్వకీయ నాశనమునకు అపార్థము చేయుదురు.**

| తిమోతికి సున్నతి చేయించాడు | తీతుకు సున్నతి చెయ్యించలేదు |
|---|---|
| అ.కార్య 16:1. సౌలు దెర్బేకును లుస్త్రకును వచ్చెను. అక్కడ తిమోతి అను ఒక శిష్యుడుండెను. అతడు విశ్వసించిన యొక యూదురాలి కుమారుడు, **అతని తండ్రి గ్రీసు దేశస్థుడు.** 2. అతడు లుస్త్రలోను ఈకొనియలోను ఉన్న సహోదరులవలన మంచిపేరు పొందినవాడు. 3. అతడు తనతోకూడ బయలుదేరి రావలెనని పౌలుకోరి, అతని తండ్రి గ్రీసుదేశస్థుడని ఆ ప్రదేశములోని యూదుల కందరికి తెలియును **గనుక వారినిబట్టి అతని తీసికొని సున్నతి చేయించెను.** | గలతీ 4:1. అటుపిమ్మట పదునాలుగు సంవత్సరములైన తరువాత నేను తీతును వెంటబెట్టుకొని బర్నబాతోకూడ యెరూషలేమునకు తిరిగి వెళ్లితిని.2. యెలోహీమ్ దర్శన ప్రకారమే వెళ్లితిని. మరియు నా ప్రయాసము వ్యర్థమవు నేమో, లేక వ్యర్థమై పోయినదేమో అని నేను అన్యజనులలో ప్రకటించుచున్న సువార్తను వారికిని ప్రత్యేకముగా ఎన్నికైనవారికిని విశదపరచితిని. 3. **అయినను నాతోకూడనున్న తీతు గ్రీసు దేశస్థుడైనను అతడు సున్నతి పొందుటకు బలవంత పెట్టబడలేదు.** |

Isaac E. Kusuma

ఈ రెండు వచనములను (అ.కార్య 16:1-3 + గలతీ 2:1-3) జాగ్రత్తగా పరిశీలించినచో: తిమోతి, తీతు ఇద్దరు గ్రీసు దేశస్తులైనను తిమోతికి సున్నతి చెయ్యించాడు తీతుకు చెయ్యించలేదు. ఎందుకు అలా జరిగింది అని చూస్తే తిమోతి విషయములో బలవంతం జరిగిందని వాక్యం ఋజువుచేస్తుంది. అదే తీతు విషయములో బలవంతం జరగలేదు. ఈమాత్రం చిన్న విషయం కూడా అర్థం చేసుకోలేని మూర్ఖులు సౌలుగారి మాటలను వక్రీకరిస్తున్నారు. ఈ వాక్యం చదవండి.

**గలతీ 5:11. సహోదరులారా, సున్నతి పొందవలెనని నేనింకను ప్రకటించుచున్నయెడల ఇప్పటికిని హింసింపబడనేల? ఆ పక్షమున సిలువ విషయమైన అభ్యంతరము తీసివేయబడును గదా? 12. మిమ్మును కలవరపెట్టువారు తమ్మును తాము ఛేదించుకొనుట మేలు.**

**సున్నతి పొందమని సౌలు గారు ఎక్కడా బోధించలేదు. ఇంకా చెప్పాలంటే అసలు యూదుల పిల్లలకే సున్నతి అవసరం లేదని బోధించాడు: చదవండి:**

అ.కార్య 21:21 21. అన్య జనులలో ఉన్న యూదులు తమ పిల్లలకు సున్నతి చేయకూడదనియు, మన ఆచారముల చొప్పున నడువకూడదనియు నీవు చెప్పుటవలన వారందరు మోషేను విడిచిపెట్టవలెనని నీవు బోధించుచున్నట్టు వీరు నిన్నుగూర్చి వర్తమానము వినియున్నారు.

సౌలు సున్నతికి వ్యతిరేకి అని ఇంకా చాలా వాక్యములు ఉన్నవి. సౌలు మాటలు అపార్థం చేస్తూ దొంగ మాటలు చెప్పుకుంటూ బ్రతుకుతున్నారు ఈ నామకార్థ సున్నతి సంబంధులు.

**ఈ క్రింది వచనములన్నీ పరిశీలించండి. అపోస్తలుడైన సౌలు సున్నతి పొందమని ఎక్కడా బోధించలేదు. అది అన్యజనులకు అవసరం లేదు.**

1 కోరింథీయులకు 7:19 యెలోహీం ఆజ్ఞలను అనుసరించుటయే ముఖ్యము గాని సున్నతి పొందుటయందు ఏమియు లేదు, సున్నతి పొందక పోవుటయందు ఏమియులేదు.

గలతియులకు 2:3 అయినను నాతోకూడనున్న తీతు గ్రీసు దేశస్థుడైనను అతడు సున్నతి పొందుటకు బలవంతపెట్టబడలేదు.

Isaac E Kusuma

గలతియులకు 5:2 చూడుడి; మీరు సున్నతి పొందినయెడల మెస్సీయ
వలన మీకు ప్రయోజనమేమియు కలుగదని పౌలను నేను మీతో
చెప్పుచున్నాను.

గలతియులకు 5:6 యషువ మెస్సీయ నందుండువారికి
సున్నతిపొందుటయందేమియు లేదు, పొందకపోవుటయందేమియు లేదు
గాని ప్రేమవలన కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనకరమగును.

గలతియులకు 5:11 సహోదరులారా, సున్నతి పొందవలెనని నేనింకను
ప్రకటించుచున్నయెడల ఇప్పటికిని హింసింపబడనేల? ఆ పక్షమున మ్రాను
విషయమైన అభ్యంతరము తీసివేయబడునుగదా?

గలతియులకు 6:12 శరీరవిషయమందు చక్కగా అగపడగోరువారెవరో వారు
తాము మెస్సీయ యొక్క మ్రాను విషయమై హింసపొందకుండుటకు మాత్రమే
సున్నతిపొందవలెనని మిమ్మును బలవంతము చేయుచున్నారు

గలతియులకు 6:13 అయితే వారు సున్నతిపొందిన వారైనను ధర్మశాస్త్రము
ఆచరింపరు; తాము మీ శరీరవిషయమందు అతిశయించు నిమిత్తము మీరు
సున్నతి పొందవలెనని కోరుచున్నారు.

ఫిలిప్పీయులకు 3:3 ఎందుకనగా శరీరమును ఆస్పదము చేసికొనక
యెలోహీం యొక్క ఆత్మవలన ఆరాధించుచు, మెస్సీయ యషువ నందు
అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచరించువారము.

కొలస్సీయులకు 2:11 మీరును, మెస్సీయ సున్నతియందు, శరీరేచ్ఛలతో
కూడిన స్వభావమును విసర్జించి ఆయనయందు చేతులతో చేయబడని
సున్నతి పొందితిరి.

Isaac E.Kusuma

కొలస్సీయులకు 3:11 ఇట్టివారిలో గ్రీసుదేశస్థుడని యూదుడని భేదము లేదు; సున్నతి పొందుటయని సున్నతి పొందక పోవుటయని భేదము లేదు; పరదేశియని సిథియనుడని దాసుడని స్వతంత్రుడని లేదుగాని, మెస్సీయే సర్వమును అందరిలో ఉన్నవాడునై యున్నాడు.

తీతుకు 1:10 అనేకులు, విశేషముగా సున్నతి సంబంధులును, అవిధేయులును వదరుబోతులును మోసపుచ్చువారునై యున్నారు.

సదా ఆయన సేవలో

బ్రదర్: ఐజక్ ఇ. కుసుమ '

ఫోన్: 98493 85038

Isaac E. Kusuma